A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260

సంచిక :01 సంపుటి : 158 శనివారం 06 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

తెలంగాణ నుంచే సోనియా గాంధీ పోటీ.?

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ జనవరి 05:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ గెలిచి తమ సత్తా చాటుకోవాలనే పట్టుదలతో ఉంది. బీఆర్ఎస్, బిజెపిల కంటే కాంగ్రెస్ వైపై జనాల చూపు ఉందని, కచ్చితంగా మెజార్టీ స్థానాలను దక్కించుకుంటాము అనే నమ్మకంతో ఉన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థుల ఎంపిక పైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఇప్పటికే కొంతమంది అభ్యర్థుల పేర్లను ఫైనల్ చేశారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీనికూడా తెలంగాణ నుంచి పోటీ చేయించాలనే పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఈ మేరకు సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయించాలని టి.పిసిసి తీర్మానం చేసింది.

తెలంగాణ నుంచి సోనియా గాంధీ ఎంపీగా పోటీ చేయిస్తే, ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉంటుందని, అన్ని స్థానాల్లోనూ గెలిచే అవకాశం ఉంటుందని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంచనా వేస్తున్నారు. కేవలం తెలంగాణలో మాత్రమే కాకుండా, దక్షిణాది రాష్ట్రాల పైన ఆ ప్రభావం కనిపిస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు. దీనిలో భాగంగానే సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయించేందుకు నాలుగు నియోజకవర్గాలను పరిశీలిస్తున్నారు. దీంతో ఆ నాలుగు నియోజకవర్గాల్లో ఎక్కడ నుంచి సోనియా పోటీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

కాంగ్రెస్ సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరి నుంచి సోనియాను పోటీ చేయించాలని చూస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ నుంచి పోటీ చేసి గెలిచారు.దీంతో సోనియా ఇక్కడి నుంచి పోటీ చేస్తే తిరుగు ఉండదని భావిస్తున్నారు.అలాగే మెదక్ నియోజకవర్గాన్ని పరిశీలిస్తున్నారు. ఇక్కడ నుంచి గతంలో ఇందిరాగాంధీ పోటీ చేసి గెలిచారు. దీంతో మెదక్ నుంచి బరిలో దిగేందుకు సోనియా ఆసక్తి చూపిస్తారని అంచనా వేస్తున్నారు.

మెదక్ లో ప్రచారం చేయకపోయినా ఇందిరాగాంధీ గెలిచారు. ఇందిరను ఓడించేందుకు పదిమంది వరకు బలమైన నేతలు పోటీకి దిగినా ఇందిరాగాంధీ గెలుపును ఆపలేకపోయారు. 2 లక్షల మెజారిటీ దక్కింది. ఇక మూడో ఆప్షన్ గా కరీంనగర్ ను పరిశీలిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటుకు కరీంనగర్ సెంటిమెంట్ ను తెరపైకి తెస్తున్నారు.

తెలంగాణ ఏర్పాటుపై మొదటిసారి సోనియా కరీంనగర్ నుంచి మాట్లాడారని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కు తెలంగాణ ఇచ్చిన లీడర్ గా సోనియా గాంధీకి ఇక్కడ జనాల్లో సానుకూలత ఉందని, కరీంనగర్ నుంచి పోటీ చేసినా సోనియా గాంధీ సులువుగా

గెలుస్తారని చెబుతున్నారు. ఇక నాలుగో ఆప్షన్ గా చేవెళ్ల నియోజకవర్గం పరిశీలిస్తున్నారు. ఈ లోకసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఇక్కడి నుంచి పోటీ చేస్తే మళ్లీ సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని భావిస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా రేవంత్ రెడ్డి ఉన్నారు.సోనియా ఇక్కడి నుంచి పోటీ చేసే ఆలోచనతోనే రేవంత్ ను ఇంఛార్జిగా నియంనించారనే ప్రచారం కూడా పార్టీలో జరుగుతోంది.

సంక్రాంతికి టిడిపి
ఫస్ట్ లిస్ట్ విడుదల.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 5

ఏపీలో పొలిటికల్ హీట్ నెమ్మదిగా పెరుగుతోంది. ఓ వైపు అధికార వైసీపీ ఇంఛార్జుల మార్పుతో ఇప్పటికే రెండు లిస్టులు విడుదల చేసింది. మరోవైపు జనసేనతో పొత్తుపెట్టుకున్న టీడీపీ లిస్టు విషయంలో ఆలస్యం అవుతోంది.ఈ క్రమంలో సంక్రాంతికి టీడీపీ ఫస్ట్ లిస్ట్ రానున్నట్టు సమాచారం. గతంలోనే లిస్టు విడుదల చేయనున్నట్లుగా టీడీపీ అధినేత చంద్రబాబు అనౌన్స్ చేశారు. కానీ పొత్తులు, సీట్ల సర్దుబాటుతో లిస్టు ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు 70 నుంచి 80 స్థానాలకు అభ్యర్థుల జాబితాను చంద్రబాబు సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. జనసేనతో పొత్తు, పార్టీలో తెలుగుతమ్ముళ్ల మధ్య పోరు వీటన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడలో కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య తిరువూరులో జరిగిన గొడవలను సీరియస్ గా తీసుకున్నారు. కేశినేని నానీని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. ఈ సారి ఎంపీ టికెట్ నానీకి లేదని తేల్చేశారు. అలా ఓవైపు పార్టీలో అంతర్గత పోరును వ్యూహాత్మకంగా పరిష్కరిస్తూనే.. మరింత దూకుడుగా ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నారట. ఈ క్రమంలోనే నేటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఈ సంక్రాంతికి మొదటి లిస్ట్ విడుదల చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ముందుగా అసెంబ్లీకి అభ్యర్థుల ప్రకటన ఉండే ఛాన్స్ ఉందట. ఫస్ట్ లిస్టులో సీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర స్థానాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. గెలుపు ఛాన్స్ ఉన్న అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసే యోచనలో టీడీపీ ఉందట. ఈ క్రమంలో ఫస్ట్

లిస్టులోనే కొంతమంది సిటింగ్ ఎమ్మెల్యేల పేర్లు ఉండబోతున్నాయని తెలుస్తోంది.

మరోవైపు గోదావరి జిల్లాల్లో జనసేన అధినేత పవన్ 25సీట్లు డిమాండ్ చేస్తున్నట్టుగా పార్టీ వర్గాల సమాచారం. 2009లో ప్రజారాజ్యం గెలుపొందిన సీట్లపై పవన్ దృష్టి పెడుతున్నారని ఈ క్రమంలోనే ఆయా సీట్ల కోసం పట్టుబడుతున్నట్లుగా తెలుస్తోంది. ఆ సీట్లతో పాటు మరికొన్ని సీట్లు అడుగుతున్న పవన్ కల్యాణ్ అడుగుతున్నారట. కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువున్న స్థానాల కోసం పవన్ పట్టుబడుతున్నారట.

ఇవన్నింటినీ దృష్టిలో పెట్టుకుని టీడీపీ తమ ఫస్ట్ లిస్టును సంక్రాంతికి విడుదల చేయనుందట. పవన్ కల్యాణ్ అడుగుతున్న స్థానాలన్నీ జనసేనకు కేటాయిస్తే ఏం జరుగుతుంది? పవన్ కల్యాణ్ డిమాండ్‌కు చంద్రబాబు దిగి వస్తారా..? తొలి జాబితాలో చోటెవరికి దక్కుతుంది? అనే సందేహాలు తెలుగు తమ్ముళ్లలో ఉన్నాయట. ఈ క్రమంలోనే ఫస్ట్ లిస్టులో ఎవరెవరు పేర్లు ఉంటాయని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారట. దీనిమీద పూర్తి క్లారిటీ రావాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే.

షర్మిల ఎక్కువగా ఊహించుకుంటున్నారా..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 05:

ఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఇటీవల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు. అయితే ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు షర్మిలకు అప్పగిస్తారనే ప్రచారం సైతం జరుగుతోంది.ఏపీలో ఎప్పటి నుంచో కాంగ్రెస్ చతికలబడం తో షర్మిల ద్వారా పార్టీని మళ్ళీ యాక్టివ్ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుంది. అయితే షర్మిల ప్రభావం ఎంతవరకు పని చేస్తుందనేది క్లారిటీ లేనప్పటికీ, మరికొద్ది నెలలోనే ఏపీలో ఎన్నికలు జరగబోతున్నాయి. షర్మిల ఏపీ రాజకీయాల్లో అడుగుపెడితే ఎవరికి నష్టం ఎవరికి లాభం అని దానిపైన అన్ని పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. ఇదిలా ఉంటే షర్మిల రాజకీయ వ్యవహార శైలిపై అనేక విమర్శలు ఉన్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ తరపున అభ్యర్థులను పోటీకి దింపుతామని, అన్ని నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని ముందుగా షర్మిల ప్రకటించారు.తాము ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఆమె పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు లేకపోవడం, తాను ముందు నుంచి పోటీ చేయాలని భావించిన పాలేరు నియోజకవర్గంలోనూ తాను పోటీ చేస్తే ఘోర ఓటమి తప్పదనే సర్వే నివేదికలతో షర్మిల వెనక్కి తగ్గారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఇప్పుడు షర్మిల తెలంగాణలో కాంగ్రెస్ గెలిచేందుకు తానే కారణమని, 31 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి తాను ఎన్నికలలో పోటీ చేయకపోవడమే కారణమని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలడం ఇష్టం ఇష్టం లేకనే తాను పోటీ నుంచి తప్పుకున్నట్లుగా షర్మిల చెబుతున్నారు.

తమ పార్టీ చేసిన త్యాగాన్ని కాంగ్రెస్ గుర్తించే, తమను కాంగ్రెస్ లోకి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నట్లు షర్మిల చెబుతున్నారు. అయితే షర్మిల చెబుతున్న ఈ మాటలపై అనేక విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. షర్మిల ప్రభావం తెలంగాణలో ఏమాత్రం లేదని ,అసలు ఆమె పార్టీ తరపు నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులే లేరని, క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణమే జరగలేదని, అటువంటిప్పుడు షర్మిల కారణంగానే కాంగ్రెస్ గెలిచింది అనడం హాస్యస్పదమంటూ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు సెటైర్లు వేస్తున్నారు. వాస్తవంగా షర్మిల తెలంగాణలో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ద్వారా ఈ ప్రయత్నాలు చేసినా, తెలంగాణ కాంగ్రెస్ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో, కాంగ్రెస్ షర్మిలను దూరంగానే ఉంచింది. ఎలాగూ ఏపీలో కాంగ్రెస్ ప్రభావం ఏమాత్రం లేకపోవడంతో, షర్మిల ను ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ చేసి, కనీసం రాయలసీమ ప్రాంతంలోనైనా కాంగ్రెస్ తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. కానీ షర్మిల మాత్రం తెలంగాణలో కాంగ్రెస్ గెలిచేందుకు తానే కారణం కాబట్టే ,తనకు పెద్దపీట వేస్తున్నారనే భ్రమ లో ఉన్నారు.

వైసీపీ ఓటమి కళ్లెదుట
కనిపిస్తోంది.
-జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ఆంధ్ర ప్రగతి మంగళగిరి జనవరి 05:

త్వరలో జరుగనున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అధికార వైకాపా చిత్తుగా ఓడిపోవడం ఖాయమని, ఆ ఓటమి వారికి స్పష్టంగా కనిపిస్తుందని, అందుకే తనపైకి కాపు నేతలను రెచ్చగొడుతుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.

మిగతాది 2లో...

అక్కడ టికెట్ రానివారందరికీ
కాంగ్రెస్ ఆప్షన్‌గా మారిందా..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 05:

ఏపీలో ఉనికిలో లేని కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసే విధంగా ఆ పార్టీ అధిష్టానం చర్యలు మొదలుపెట్టింది. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను పార్టీలో ఈ రోజే చేర్చుకుంది.ఆ పార్టీని విలీనం చేసుకుని ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించబోతోంది. షర్మిల ప్రభావం కాంగ్రెస్ పై ఎంత మేరకు పనిచేస్తుందనేది మరి కొంతకాలం గడిస్తే గాని చెప్పలేం. అయితే ఏపీ అధికార పార్టీ వైసిపి లో నియోజకవర్గ ఇన్చార్జిల మార్పుకు శ్రీకారం చుట్టడంతో, అక్కడ టికెట్ దక్కే అవకాశం లేని వారందరికీ, ఇప్పుడు కాంగ్రెస్ నే ఆప్షన్ గా కనిపిస్తోంది. ఇప్పటికే టిడిపి , జనసేన టికెట్ల సర్దుబాటు విషయంలో ఒక క్లారిటీకి వచ్చాయి.దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ టిడిపి ఇప్పటికే అభ్యర్థులను గుర్తించింది . కొత్తగా పార్టీలో ఎవరు చేరినా, టిక్కెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో వైసిపిలో టికెట్ దక్కని వారంతా ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ను ఆప్షన్ గా చూస్తున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ లో చేరేందుకు జగన్ కు అత్యంత సన్నిహితులైన కొంతమంది ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది ఇప్పటికే మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పార్టీకి రాజీనామా చేశారు . కాంగ్రెస్ లో చేరుతున్నట్లుగా ప్రకటించారు .

షర్మిల వెంటే తాను నడుస్తానని ఆళ్ల చెబుతున్నారు. ఇంకా అనేకమంది కీలక నేతల పేర్లు వినిపిస్తున్నాయి. విజయవాడ సెంట్రల్ సీటు దక్కకపోవడంతో అసంతృప్తికి గురైన మల్లాది విష్ణు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లుగా ఆయన వర్గీయులు కొంతమంది ప్రచారం చేస్తున్నారు . అలాగే జగన్ కు అత్యంత సన్నిహితుడైన రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని, కాంగ్రెస్ లోకి వెళ్తారనే



ప్రచారం జరుగుతోంది . రాయచోటిలో ఓ ముస్లిం అధికారికి జగన్ సీటు ఇచ్చేందుకు చూస్తున్నారని , దీంతో అసంతృప్తికి గురై కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు శ్రీకాంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. వీరే కాకుండా జగన్ కు అత్యంత సన్నిహితులైన ఎమ్మెల్యేలు చాలామంది కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో కాంగ్రెస్ లో ఊహించని విధంగా చేరికలు జోరందుకునే అవకాశం కనిపిస్తోంది.

ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్ధిదారులకు రు.4.02 కోట్ల లబ్ధి.

-మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:
సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.4.02 కోట్లు జమ చేశామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా తెలిపారు. శుక్రవారం నవరత్నాలు-ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాల చేత లబ్ధి పొందని 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్ల రూపాయలను నేడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారుతో పాటు ఎం ఎస్ ఎం ఈ డైరక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలామ్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు వీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.4.02 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసారన్నారు. ఇందులో భాగంగా అమ్మఒడి కార్యక్రమం కింద 1616 మంది లబ్ధిదారులకు రూ.2.30 లక్షలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 614 మంది లబ్ధిదారులకు రూ 6.14 లక్షలు, ఈబీసీ నేస్తం కింద 163 మంది లబ్ధిదారులకు రూ.2.44 లక్షలు, వైయస్సార్ కళ్యాణ మస్తు మరియు షాధి తోఫా కింద 88 మంది లబ్ధిదారులకు 7.42 లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం కింద 27 మంది లబ్ధిదారులకు 4.04 లక్షలు, వైయస్సార్ వాహన మిత్ర కింద 77 మంది

లబ్ధిదారులకు 7.70 లక్షలు వెరసి మొత్తం రు.2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.4.02 కోట్లు జమ చేశామని రాష్ట్ర మైనారిటీ సలహాదారుడు హబీబుల్లావివరించారు. అనంతరం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా , ఎం ఎస్ ఎం ఈ డైరక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలామ్,ఈ బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, తదితరులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

మహానంది టోల్ గేట్ పాట రు 1.71 కోట్లు.

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 05:

మహానంది క్షేత్రమ్ లో ఏడాది వసూళ్లకు సంబందించి టెండర్లు పిలిచారు.అత్యధికంగా మహానంది కీ వచ్చే వాహనాలు కు వసూలు చేసే వేలం భారీగా పోయింది..2024కు గానూ శివశంకర్ రెడ్డి అనే కాంట్రాక్టర్ రూ 1.71 కోట్లు చెల్లించడానికి ముందుకు వచ్చినట్లు అధికారవర్గాలు తెలిపాయి.ఇఓ చంద్ర శేకర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర్ రెడ్డి లు ఈ వేలం పాటలు జరిపారు.8 అంశాలు పై జరిపిన వేలం పాటల్లో రూ 2.71కోట్లు చెల్లించడానికి కాంట్రాక్టర్ లు ముందుకు వచ్చినట్లు సమాచారం.అతి ఎక్కువ గా టోల్ గేట్ కు రాగా ఆతరువాత 2,3,4,5స్తనాలో అభిషేక సేవకు రూ 47లక్షలు,సెల్ పాయింట్ వేలం కు రూ 18.27 లక్షలు ,మరుగు దొడ్లు వేలం కు రూ 12 లక్షలు , సంప్రదాయ దుస్తులు వేలం కు రూ 8.50 లక్షలు వేలం దారులు పాడినట్లు తెలిసింది..బోర్డ్ సమావేశమ్ లో ఆమోదించి వేలం దారులకు గ్రీన్ సిగ్నల్ ఈస్తారు.

ఏపీ టీడీపీ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:
నంద్యాల బొమ్మలసత్రం లోని అంబెద్కర్ విగ్రహం ఎదుట ఏపీ టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దువ్వూరు భాస్కర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, ఉపాధ్యక్షుడు బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సుందర్ రాజు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు,టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో క్రిస్టియన్లను నిలువునా ముంచి వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు.గత టీడీపీ ప్రభుత్వంలో క్రిస్టియన్లకు,దళితులకు 28 పథకాలు అందించిన ఘనత చంద్రబాబుదే నాని గుర్తుచేశారు.వైసీపీ ప్రభుత్వం అవన్నీ రద్దు చేసి బటన్ నొక్కుడు తో దళితులు ఎంతో కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. క్రిస్టియన్లను కేవలం ఓటు బ్యాంకు గా ఉపయోగించు కుంటుందని విమర్శించారు.న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం విస్మరించడం దారుణమన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూర్ జనవరి 05:
గత 11 రోజుల నుండి మున్సిపల్ కార్మికులు నిరవధికంగా సమ్మె చేస్తున్న వారి సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ మీదగా పటేల్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి పటేల్ సెంటర్లో రాష్ట్ర రాస్తారో క్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే గోవిందు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని మాట ఇచ్చి నేడు మడమతిప్పిన పరిస్థితి కనపడుతుందని ఆయన ఆరోపించారు .కరోనా కాలంలో ప్రజల ప్రాణాలు కాపాడుతున్న మున్సిపల్ కార్మికులు దేవుళ్ళుగా భావించిన నాయకులు నేడు వారి సమస్యలు పరిష్కరించకపోవడం దురదృష్టకరమన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె వల్ల పట్టణ ప్రాంతాలలో మురికి ముద్ద చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు నిలయంగా మారి ప్రజలు అంటు రోగాల బారిన పడిన పరిస్థితి నేడు కనపడుతుంది ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన ప్రభుత్వం నేడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలైన కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ను రెగ్యులర్ చేసి వారికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని .ఆప్కాస్ లో పనిచేస్తున్న 90 వేల మంది కార్మికులను రెగ్యులర్ చేయాలని. కార్మికుడు చనిపోతే ఆయన కుటుంబంలో ఒక్కొరికి ఉద్యోగం ఇవ్వాలని కరోనాకాలంలో మరణించిన ప్రతి కార్మికు డికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని .తదితర న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా లారీ. ఆటో .ఇతర వాహనాల డ్రైవర్స్ కు ప్రమాదకరంగా మారే ఇండియన్ జ్యుడీషియన్ కోడ్ 106/2 కోడ్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కోడును వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆర్ శేఖర్. ఐ ఎఫ్ టి యు డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ .సత్యరాజు .మా భాష. సుందర్రాజు .మద్దిలేటి .శంకర్ .మల్లీ తదితర మున్సిపల్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:
నంద్యాల కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని నంద్యాల జిల్లా అధ్యక్షులు కొంతలపాడు మద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా కావడంతో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏడో తేదీ ఆదివారం సాయిబాబా నగర్ లోని కుబ్రా ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. అదేవిధంగా కుమ్మరి శాలివాహన నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించడం జరుగుతుందని, కుమ్మరి శాలివాడ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలనితెలిపారు. నూతన కమిటీ సభ్యులు కుల సంఘానికి సహాయ సహకారాలు అందించాలని అందరికీ అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు కే మద్దయ్య కొంతలపాడు, ప్రధాన కార్యదర్శి బలరాముడు, కోశాధికారి కే దస్తగిరి, గౌరవ అధ్యక్షుడు పట్నం రాముడు, కే సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.?

గిరజనుల జీవనోపాధి, వసతుల కల్పనకు ప్రణాళికలు .

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 05:
మహానంది మండలం ఆర్. యస్. గాజులపల్లె గ్రామంలోని చెంచుకాలనిలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం తహశీల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపిడిఓ శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. చెంచుకాలనిలోని గిరిజనులందరికి పక్క ఇళ్ళు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామనికి రహదారుల నిర్మాణము, ప్రతి ఇంటికి విద్యుత్, అందరికి విద్యా నాణ్య మైన విద్య, నైపుణ్య వికాసం, అందరికి ఆరోగ్యం, అందరికి పౌష్టిక ఆహారము, జీవనోపాదులు మెరుగు పరుచడం మరియు ప్రచార సాధనలా సౌకర్యలు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎపివో మనోహర్, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 05:
గవర్నమెంట్ హై స్కూల్ లో ఉన్న విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకోవలసి వస్తుంది.. .గత సంవత్సరాలనుండి చెత్త, చెదారం అన్ని ఇక్కడే వేస్తున్నారు అని పలుమార్లు గ్రామపంచాయతీ, ఎంపీడీఓ, ఎం అర్ ఓ, ఎం ఎల్ ఏ, అధికారులుకు తెలియచేసిన, అధికారులు కు చీమ కుట్టినట్టు కూడా లేదు . ఈ స్కూల్ లో, కాలేజీ లలో దాదాపుగా 700 వందల మంది విద్యార్థులు చదుకుంటున్నారు . ఈ దుర్వాసనతో విద్యార్థులు ప్రతి రోజు 5 నుండి 10 మంది ప్రతి రోజు చదువుకోకుండా హాస్పిటల్ ల చుట్టూ రోగాలతో తిరుగుతూ ప్రాణాలు పోగొట్టుకోవలసి వస్తుందని జిల్లా సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ.. పాణ్యం గ్రామంలో డంపు యర్డు లు లేక చెత్త ప్లాస్టిక్, వెస్ట్ పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు స్కూల్ ఆనుకొని వేస్తున్నందున ఈ విద్యార్థులు కు డెంగీ, మాలేరియా, టైఫాడ్, తదితరు రోగాలు వస్తున్నా ఏ అధికారి ఇంతవరకు చూసి చూడనట్టు పోతున్నారు. గ్రామ పంచాయితీ అధికారులు చెత్త, పన్నులు విధిస్తారు, కానీ చెత్త ఎక్కడ వేయాలో తెలియకుండా ఉంటు విద్యార్థులు భవిష్యత్తు తో గ్రామ పంచయితే అధికారులను సస్పెండ్ చేయాలని మేము కలెక్టర్ ని కోరుకుంటున్నాం ఇలాగే ఉంటే స్పందన కార్యక్రమం లో వినతిపత్రం ఇస్తాము.ఈ కార్యక్రమం లో రాజు రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం

(కౌతాళం):-
కౌతాళం మండలం పరిధిలో ఎరిగేరి గ్రామంలో పాఠశాల అవరణంలో సర్పంచ్ గోవిందు అధ్యక్షతనలో "జగనన్న ఆరోగ్య సురక్ష -2 "కార్యక్రమం నిర్వహించారు.ఈ ఎంపీడీవో సుబ్బరాజు సందర్భంగా భాగంగా ఆప్తాలిక్ కౌంటర్,ఎగ్ కౌంటర్,ఫార్మసీ కౌంటర్,ల్యాబ్ కౌంటర్లను అధికారులు,ప్రజా ప్రతినిధులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి,ఇమ్మనియెల్ రాజ్, మెడికల్ ఆఫీసర్స్ దినేష్ కుమార్,హితేష్ రెడ్డి,వైష్ణవి,ఆప్తాలిక్ అసిస్టెంట్ మంజుల,పంచాయతీ సెక్రటరీ, వైఎస్సార్సీపీ నాయకులు నీలకంఠ రెడ్డి, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వర తాపీ పనివార్ల సంక్షేమ

సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఏలేశ్వరంలో శ్రీ విఘ్నేశ్వర తాపీ పనివార్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గనికి ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈ ఎన్నికలో ప్రెసిడెంట్ అభ్యర్థిలుగా శిడగం శ్రీను, ధనేడి చిన్న, నందికొమ్ము నాగ శంకర్, గెద్ద శ్రీను పోటీ చేయగా నందికొమ్ము నాగ శంకర్ విజయాన్ని సాధించారు. కార్యవర్గంలో మిగిలిన ముగ్గురు వైస్ ప్రెసిడెంట్గా ధనేడి చిన్న, సెక్రటరీగా పలికల శ్రీను, జాయింట్ సెక్రటరీగా శిడగం శ్రీను, ట్రెజరర్ గా గెద్ద శ్రీను, కార్యవర్గ సభ్యులుగా సుమారు 15 మంది అలాగే గౌరవ అధ్యక్షులుగా కర్రోతు మన్నియ్యా, పెమ్మాడ కొండబాబు, గుసిడి శివ, పతివాడ సత్యనారాయణ, ఎల్లం శెట్టి రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి.

రానున్న ఎన్నికల నేపథ్యంలో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించిన నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:

రానున్న సార్వత్రిక ఎన్నికల మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్పీ కే.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నుండి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదయ్యి ట్రైల్ నడుస్తున్న కేసుల స్థితిగతులు, జిల్లాలో గుర్తించిన అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వివరాలు, లైసెన్సుడ్ తుపాకులు, ఎన్ బి డబ్ల్యు ఎస్ గ్రామాలకు సంబంధించిన సమాచారం, చెక్ పోస్ట్స్, ఎన్ఫోర్స్మెంట్ చర్యలు మరియు ఇతర అంశాలను సమీక్షించి పలు సూచనలు తెలియచేసారు. ఈ సమావేశంలో ఎస్పీ కే రఘువీర్

రెడ్డి మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధముగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకోని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి, మంచి ప్రవర్తనకు బైండోవర్ చేయాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకుల లైసెన్సులను పరిశీలించాలని, ముందస్తు సమాచారం, సమిష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని, తరచూ కార్డన్ సెర్చ్ నిర్వహించాలని, చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని, వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని, రౌడీ షీటర్స్ పై ఉన్న కేసులపై ప్రత్యక దృస్టి ఉంచి ,వారిపై నిఘా ఉంచాలని ,పెండింగ్ ఎన్.బిడబ్ల్యూఎస్ ను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశించారు.

7 వ రోజు ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించిన లక్ష్మీ నరసింహ యాదవ్.

ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 05:

డోన్ నియోజకవర్గం, బెతంచేర్ల మండలం , అర్ యస్ రంగాపురం గ్రామం , నాగమల్లకుంట గ్రామం . ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచార భాగంలో నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ బేతంచెర్ల మండలం , రంగాపురం , నాగమల్లకుంట , గ్రామాల నందు విసృతంగా ప్రచారం నిర్వహించారు.ప్రతి గడప , గడప నందు లక్ష్మి నరసింహ యాదవ్ కి ప్రజలు నీరాజనాలు పలికారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం , మనందరికీ మంచి రోజులు రాబోతున్నాయి.మళ్ళీ ఇందిరమ్మ పాలన కొనసాగిద్దాం.రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ .

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధమ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:

నంద్యాల జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నకిలీ విత్తనాల ముఠా నాయకుడు పోచా బ్రహ్మానంద రెడ్డి అక్రమాలను రైతు దోపిడీలను ప్రభుత్వ భూములను అడ్డదారులు దోచుకుంటున్న బీకేసింగ్ ఆగడాలను అరికట్టేందుకు కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు ద్వారా వీరి అవినీతి అక్రమాలను అరికట్టేందుకు ఈనెల ఆరో తేదీ బనగానపల్లెలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లాకార్యదర్శిఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ..

నంద్యాల జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాలలో నకిలీ విత్తనాల వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు పార్లమెంటు సభ్యునిగా కోట్ల రూపాయలు అధికార పార్టీనాయకులకు ఇచ్చి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయి మూడు పువ్వులు ఆరు కాయలుగా నకిలీ విత్తనాల వ్యాపారం అభివృద్ధి చేసు కున్నాడని

అదే తరహాలో రెవెన్యూ అధికారులను తన డబ్బులతో లొంగదీసుకుని ప్రభుత్వభూములను భూకబ్జాలు చేసుకుని ప్లాట్లుగా అమ్ముకుంటున్న అగ్రసేని %ఉ% తిరుమల ఎస్టేట్ యాజమాని బీకేసింగ్ అక్రమాలకు అంతులేకుండా పోయిందని వీరి ఆగడాలను అడ్డుకట్ట వేసేందుకు జనవరి 6 తేదీ బన గానపల్లె పట్టణంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలలో కార్యాచరణ రూపొందించుకొని అలాగే రైతుల పట్ల దోపిడీ దుర్మార్గాలతో పాలిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వము రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ఈ మహాసభలు దోహదపడతాయని జిల్లాలోని రైతులందరూ జరుగుతున్న మహాసభలను జయప్రదం చేసేందుకు తరలి రావాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

మూడవరోజు నంద్యాలలో మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె ఉధృతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:

నంద్యాలలో మూడవరోజు మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం దగ్గరకు వచ్చి టిడిపి యువ నాయకులు ఫిరోజ్.వారి బృందం వచ్చి మద్దతు తెలపడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ ప్రతాప్ తెలిపారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ.. నంద్యాలలో మూడవరోజు మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం దగ్గర నుండి సంజీవ నగర్ గేట్ శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలీగా పోయి అక్కడ రాస్తారోకో నిర్వహించి అనంతరం రాజ్ థియేటర్ మీదుగా పద్మావతి నగర్ ఆర్చి దగ్గర నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న శిబిరం దగ్గరికి చేరుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు మినిస్టర్లు వారి వేతనాలు లక్షలకు లక్షలు పెంచుకోవడం జరుగుతుంది కానీ సంపదను సృష్టించే కార్మికులు కనీస వేతనాలు అమలు చేయాలంటే వారికి మనసు రాదు.

మున్సిపాలిటీలలో గత 30.40 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలంటే మనసు రావడం లేదు అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటే చేతులు రావడం లేదు, కార్మికుని అవసరాలకు నిత్యవసర సరుకులు పెరుగుదలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తే గాని కార్మికుని కుటుంబాలు గడవు ఇలా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోవడం దుర్మార్గం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జేఏసీని చర్చలకు పిలిచి సమ్మె ఉధృతం కాక మునిపే సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. లేని ఎడల ఇంకా పెద్ద ఎత్తున ఈ సమ్మెను తీసుకుపోతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ కాంట్రాక్టు కార్మికులు శివరాముడు మస్తానయ్య మద్దయ్య తో పాటు మహిళలు యువ కార్మికులు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

ఎన్నికల ఏర్పాట్లకు సన్నద్ధం కండి.

-ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వహించండి.

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:

రాబోయే సార్వత్రిక ఎన్నికల విధుల్లో అలసత్వం లేకుండా అప్పగించిన పనులను నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఈఆర్ఓ, ఎఈఆర్ఓ, సంబంధిత స్పెషల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన చాంబర్లో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫారమ్లు, అనోమలిస్ పెండింగ్, ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పోలింగ్ సిబ్బంది నియామకం, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్పై రిపోర్ట్ లు, పీఎస్ఈలు, డీఎస్ఈలు తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన పనుల్లో అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓ, సంబంధిత స్పెషల్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఫారం-6,7,8 అన్ని దరఖాస్తులు పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు విచారించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. అధికంగా తొలగింపులు, చేర్పులు ఉన్నట్లయితే అందుకు గల కారణాలు సిద్ధంగా ఉండాలన్నారు. జంక్ క్యారెక్టర్స్



వున్నవి,10 కంటే ఎక్కువ ఓట్లు వున్న కుటుంబాలకు సంబంధించిన వివరాలు, పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతుల కల్పన, డిస్ప్యూచ్ కేంద్రాలు తదితర వాటిల్లో పెండింగ్లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, నంద్యాల డోన్ ఆత్మకూరు ఆర్డీవోలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఎం దాసులు, స్పెషల్ అధికారులు పాల్గొన్నారు

వైసీపీ పతనానికి నాంది పలుకుదాం రా కదలి రా".

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05

తెలుగుదేశం పిలుస్తోంది రా కదలి రా అంటూ అన్న నందమూరి తారకరాముని పిలుపునకు యావత్ ఆంధ్రదేశం తన వెంట నడిచిందని ఇప్పుడు అదే నినాదంతోనే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లేలా తెలుగుదేశం పార్టీ కార్యాచరణ రూపొందించిందని.మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 9వ తేదీన ఆళ్లగడ్డ పట్టణంలో జరిగే ఎన్నికల శంఖారావం సభ ఏర్పాట్లను మాజీ మంత్రి నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎన్ఎండి ఫారూక్ తో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి భూమా అఖిల ప్రియ. భూమా విఖ్యాత్ రెడ్డి.గౌరు వెంకట్ రెడ్డి. ధర్మవరం సుబారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అబ్జర్వర్ పోతుల రవి పరిశీలించారు.ఈ సందర్భంగా బహిరంగసభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరు కాబోతున్నారని కావున ప్రతి ఒక్కరు కదలి వచ్చి జగన్ అరాచక పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు.

"వైఎస్సార్ ఫించన్ కానుక"

- ఇప్పుడు ఫించన్ ప్రతీ నెలకు రూ.3000/- లు..

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 05:

వైఎస్సార్ ఫించన్ కానుక కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు 35 వ వార్డ్: సుంకులమ్మ గుడి దగ్గర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులుకాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగించారు. అనంతరం కొంతమందికి ఫించన్లు అందజేశారు ఎమ్మెల్యే మరియు నగర మేయర్ బీవై.రామయ్య.ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ సాపూరు మాధురి,సాపూరు వీరయ్య,ఇంకా పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్ రెడ్డి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాల చేత లబ్ధి పొందని 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్ల రూపాయలను నేడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్.జగన్ మోహన్ రెడ్డి

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బివై.రామయ్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, జిల్లా అధికారులు మరియు లబ్దిదారులు. జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులై ఉండి మిగిలిపోయిన 3089 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.4.78కోట్ల రూపాయలు జమ

గిరిజనులు సంకటితమై ఐక్యం కావాలి.

- ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

-7న విజయవాడలో గిరిజన శంఖారావం.

-వెలుగోడు జమ్మి నగర్ తండాలో గిరిజన శంఖారావం గోడపత్రికలు ఆవిష్కరణ.

ఆంధ్ర ప్రగతి వెలుగోడు జనవరి 05:
కొత్త సంవత్సరం ప్రారంభంలో గిరిజనులంతా ఏకమై శంఖారావం పూరిస్తామని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. శుక్రవారం వెలుగోడు మండలం జెమి నగర్ తండాలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ గిరిజనులతో సమావేశం అయ్యారు. అనంతరం జనవరి 7న జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన జగనన్న ప్రభుత్వంలో గిరిజనులకు అన్ని విధాల మేలు జరిగే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో గిరిజనులకు ఎన్నడూ లేని విధంగా స్వేచ్ఛ స్వతంత్రం వచ్చి గిరిజనులు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారన్నారు. అందులో భాగంగానే జనవరి 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా నిర్వహిస్తున్న గిరిజన శంఖారావం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆయన ఆదివారం వెల్లడించారు
విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే సభలో రాష్ట్రంలోని నలమూలాల నుండి వేలాదిమంది గిరిజనులు తరలి వస్తున్నట్లు తెలిపారు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మేలు వారి సమస్యలు వివరిస్తామన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర , వైఎస్ఆర్సిపి నేతలు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు, సభ అధ్యక్షులుగా ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఎమ్మెల్సీ కుంభ రవిబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అనేక గిరిజన తెగల ప్రతినిధులు హాజరుకానున్న సభలో పలు రాష్ట్రంలో చెందిన గిరిజన నేతలు జాతీయ గిరిజన హక్కులనేతలు సౌహార్ధ సందేహాలు ఇస్తారన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో నృత్యాలతో అలరించే విధంగా బంజారాల వేషధారణలో అందరిని ఆకట్టుకునేలా నృత్యాలు ఉంటాయని తెలిపారు కావున ప్రతి ఒక్క గిరిజనుడు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చి ఈ సభను జయప్రదం చేయవలసిందిగా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వెలుగోడు వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, బద్దు నాయక్, నగేష్ నాయక్, జిపిఎస్ వెలుగోడు మండల అధ్యక్షుడు స్వామి నాయక్, కే బాలు నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, మంగు నాయక్, సచిన్ నాయక్, విజయేంద్ర నాయక్, చంద్ర నాయక్, నాగరాజు నాయక్ కిషోర్ నాయక్ వెంకటేష్ నాయక్, జానకి బాయి, తులసి బాయి, ముత్యాలమ్మ వాయి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మా జీతాలు పెంచండి

- మా కుటుంబం కాపాడండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:
మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని, జీవో నెంబర్ 7 ప్రకారం స్కిల్డ్ , సెమి స్కిల్డ్ వేతనాలు అర్హులైన కార్మికులకు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 11వ రోజు నిరవధిక సమ్మె లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీలను నెరవేర్చాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట పొర్లుదండాలు పెడుతూ జగనన్న మా జీతాలు పెంచండి– మా కుటుంబాలను కాపాడండి– మున్సిపల్ కార్మికులకు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి. అంటూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి భాస్కరాచారి , నాయకులు ఆదాము, రామాంజనేయులు, నాగేశ్వరరావు ,మురళి,సిద్దయ్య, లతోపాటు మున్సిపల్ కార్మికులు 100 మంది పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష , కార్యదర్శులు లక్ష్మణ్ , కే. మహమ్మద్ గౌస్ ఈ నిరవధిక సమ్మెకు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అసెంబ్లీలో చెప్పిన మాటలను నెరవేర్చాలని ,స్కిల్డ్ , సెమి స్కిల్డ్ , వేతనాలను జీవో నెంబర్ 7 ప్రకారం అర్హులైన వారందరికీ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అన్ని డిమాండ్ల సాధనకు ఈరోజు జరుగుతున్న చర్చలలో ప్రభుత్వం ముందుకు రావాలని లేకుంటే నిరవధిక సమ్మె ఉధృతం చేస్తామని తెలుపగా వీళ్ళు చేసే సమ్మె పోరాటానికి టిడిపి ప్రత్యక్షంగా పాల్గొంటామని అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పెట్టి అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని హామీని ఇచ్చారు. ముఖ్యంగా కార్మికులంతా మరింత ఐకమత్యంగా పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 11వ రోజు నిరవేదిక సమ్మెలో కూర్చున్న కార్మికులకు సిపిఎం పట్టణ కార్యదర్శి నరసింహ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, ఎస్డిపిఐ పార్టీ నాయకులు కరీముల్లా లు పాల్గొని మాట్లాడటం జరిగింది.

వైసీపీ ఓటమి కళ్లెదుట కనిపిస్తోంది.

"రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటమి అనివార్యమని స్పష్టంగా తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తాము వైసీపీని సాగనంపుతున్నామని సర్వేల ద్వారా వెల్లడిస్తూనే ఉన్నారు. అవినీతి, అస్తవ్యస్త, హింసాత్మక విధానాలతో సాగుతున్న వైసీపీ పాలనను చాలా బలంగా ఎదుర్కొంటున్న పార్టీ జనసేన. ఎమర్జెన్సీ సమయంలో అప్పటి పాలక పక్షాన్ని నిలువరించి దేశ ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. అదేరీతిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు అని ప్రకటించి నేను మొదలుపెట్టిన ఒక కార్యాచరణ వైసీపీకీ, ఆ పార్టీని నడిపే నాయకుడికి కంటగింపుగా మారింది. జనసేనకు శాసన వ్యవస్థలో స్థానం లేకపోయినా ప్రజా జీవనంలో బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా నిలిచినందుకే ఎన్నో దాడులు.. దిగజారిన విమర్శలు చేస్తోంది వైసీపీ. అసభ్యకర దూషణలకి దిగి, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డా తట్టుకొని నిలబడుతూనే ఉన్నాం. అన్ని సామాజిక వర్గాల్లోనూ నిర్దిష్టమైన శాతం, కాపు సామాజిక వర్గంలో బలమైన శాతం జనసేనకు అండగా ఉండటం వైసీపీకి జీర్ణం కావడం లేదు. ఈ క్రమంలోనే కులపరమైన అస్త్రాన్ని వైసీపీ ప్రయోగిస్తోంది. అందులో భాగంగా నేను గౌరవించే కాపు పెద్దలను రెచ్చగొట్టి... పార్టీని బలహీనపరచే దుష్ట ప్రయత్నాలకు ఒడిగడుతోంది. సదరు కాపు పెద్దలు ఆ విధంగా మాట్లాడటానికి వారి కారణాలు వారికి ఉండవచ్చు. వాటిని నేను సహృదయంతో అర్థం చేసుకోగలను. వారి దూషణలను నేను దీవెనలుగా తీసుకొంటాను అని తెలియచేస్తున్నాను.
రాష్ట్ర విస్తృత ప్రయోజనాలను కాంక్షిస్తూ నేను తీసుకొనే నిర్ణయాలకు సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జనసేన ఆవిర్భావం నుంచీ నేటి వరకూ ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాల కోసమే అడుగులు వేస్తున్నాను అని అందరికీ తెలుసు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల సాధికారతతోపాటు, అగ్ర కులాల్లోని పేదలకు అండగా నిలిచి వారి ఆర్థిక ఉన్నతికి దోహదపడాలన్నదే నా ఉద్దేశం. కులాలను కలిపే ఆలోచనా విధానంతోనే అందరూ ఒక తాటిపైకి రాగలరని విశ్వసిస్తాను.
తూర్పు కాపు, మత్స్యకార, శెట్టి బలిజ, గౌడ, కొప్పుల వెలమ, పద్మశాలి, దేవాంగ, విశ్వబ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, రజక, కాళింగ, వడ్డెర లాంటి బీసీ కులాలు, సంఖ్యాబలం లేని ఎంబీసీలు, మాల, మాదిగ, రెల్లి, ఎస్సీ ఉప కులాలు, ఎస్టీ కులాలను కలుపుకొని అడుగులు వేసే సమర్థత కాపులకు ఉంది కాబట్టే పెద్దన్న పాత్ర తీసుకోవాలని కోరాను. అందుకు అనుగుణంగా కాపు యువత, మహిళలు, విజ్ఞులు నడుం బిగించారు. కులాలు, వర్గాల మధ్య ఎన్ని అపోహలు ఉన్నా ప్రజలందరి కనీస అవసరాలు, కనీస ప్రయోజనాలు సాధించుకొనే క్రమంలో అందరూ కలసి నడవాలి.
రాబోయే ఎన్నికల్లో కాపులు ఖచ్చితంగా నిర్ణయాత్మక, క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించారు. కాబట్టే కాపులలో అంతర్గత విభేదాలు తీసుకువచ్చే క్రమంలోనే వైసీపీ కుట్రలకు తెర తీసింది. కొందరు కాపు పెద్దలను జనసేనపైకి ప్రయోగిస్తోంది. జనసేనపైనా, నాపైనా సామాజిక మాధ్యమాల్లో విషపు రాతలు రాయించడం, అపోహలు సృష్టించే తప్పుడు వార్తలను కేవలం కాపు సామాజిక వర్గం వారి మొబైల్ ఫోన్లకు మాత్రమే పంపడం లాంటి దుశ్చర్యలకు ఒడిగడుతోంది.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే అభివృద్ధిలో కాపులు కచ్చితంగా పెద్దన్న పాత్ర పోషించాలని నేను బలంగా విశ్వసిస్తాను. రాష్ట్రంలో పట్టాలు తప్పిన పాలనను సరిదిద్దే క్రమంలో కాపు సామాజిక వర్గం ఒక గురుతర బాధ్యత వహించబోతుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – తెలుగు దేశం పొత్తుకి శ్రీ నరేంద్ర మోదీ ఆశీస్సులు ఉన్నాయి. ఆ ఆశీస్సులతోనే రాష్ట్ర అభివృద్ధి కోసం ఇరు పక్షాలు ఒక విశ్వసనీయ పొత్తుతో అడుగులు వేస్తున్నాయి.
ఈ క్రమంలో నేను ఏ నిర్ణయం తీసుకున్నా... ఏం మాట్లాడినా అందుకు ఒక బలమైన హేతువు ఉంటుంది. దూరదృష్టితో దీర్ఘకాలిక రాష్ట్ర ప్రయోజనాలను లక్ష్యించి పని చేస్తాను. అవి ఇప్పటికిప్పుడు కంటికి కనిపించకపోవచ్చు. నేను లక్ష్యించినవి, ఆశించినవి నెరవేరిన రోజున – నన్ను అపార్థం చేసుకొని, ఈ క్షణం దూషిస్తున్న కాపు పెద్దలు కచ్చితంగా హర్షిస్తారు.
కాపు రిజర్వేషన్ పోరాటాన్ని హింసాత్మకంగా మార్చిన మాస్టర్ క్రిమినల్ బ్రెయిన్ ఆ తర్వాత ఎటు మళ్లిందో కాపు సామాజిక వర్గం గ్రహించింది.
కాపులకు రిజర్వేషన్ ఇచ్చేది లేదు అని కాపులకు బలమైన జిల్లా అని అందరూ భావించే తూర్పుగోదావరి వెళ్ళి జగ్గంపేటలో కరాఖండీగా ప్రకటించిన శ్రీ జగన్ రెడ్డిని కాపు పెద్దలు ప్రశ్నించాలి. కాపు కార్పొరేషన్ కి నిధులు కేటాయింపు ఏమైందో నిలదీయాలి. సంక్షేమ పథకాల ద్వారా కాపులకు వెళ్ళే లబ్ధిని కూడా కాపు కార్పొరేషన్ లెక్కల్లో చూపించడం ఏమిటని అడగండి. ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్లో కాపులకి ఇచ్చిన కోటాను తొలగించిన వ్యక్తిని ప్రశ్నించాలి.
కాపులను కాపు నాయకులతో తిట్టిస్తూ, తూలనాడిస్తున్న వ్యక్తిని కాకుండా నన్ను దూషించడం వల్ల ఎవరికి ప్రయోజనమో గ్రహించాలి. నేను ఇంకా శాసన సభలోకి అడుగుపెట్టలేదు. నాతోపాటు ఎమ్మెల్యేలను తీసుకువెళ్లే రాజకీయ ప్రస్థానంలో ముందుకు వెళ్తున్న నాకు ముందరి కాళ్ళకు బంధాలు వేయించాలని చూస్తున్నది ఎవరో ప్రజలు గ్రహిస్తూనే ఉన్నారు. కుట్రలు, కుతంత్రాలతో అల్లిన వైసీపీ వలలో చిక్కుకోవద్దని నేను గౌరవించే కాపు పెద్దలకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. నన్ను దూషించే సదరు కాపు పెద్దలకు జనసేన పార్టీ వాకిలి ఎప్పుడూ తెరిచే ఉంటుందని తెలియచేస్తున్నాను.
వైసీపీ ప్రాయోజిత విషపూరిత ప్రచారాలను, తప్పుడు అభిప్రాయాలతో కూడిన విశ్లేషణలు, వార్తలను విశ్వసించవద్దని కాపు సామాజిక వర్గంతోపాటు ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూనే నిర్ణయాలు తీసుకొంటాను అని తెలియచేసుకొంటున్నాను" అని అన్నారు.

రైతులు భూముల రీ సర్వే సవరణలను సద్వినియోగం చేసుకోవాలి.

- తహసిల్దార్ జనార్దన్ శెట్టి

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 05:
రైతులు భూముల రీ సర్వే సవరణలను సద్వినియోగం చేసుకోవాలని మహానంది తహసిల్దార్ జనార్దన్ శెట్టి కోరారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 2వద్ద సర్పంచ్ చంటి అధ్యక్షతన రీ సర్వే సవరణలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ జనార్దన్ శెట్టి, భూముల రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు రీ సర్వే సవరణ పై గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు భూముల రి సర్వే లపై సందేహాలు ఉంటే, సంబంధిత అధికారులతో గ్రామ సభలలో పాల్గొని సవరించుకోగలరని తెలిపారు. రైతులు భూ సర్వే లో జరిగిన పొరపాట్లు సవరణకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు, సంబంధిత రికార్డులను లేదా పత్రాలను గ్రామ సభల్లో వచ్చిన అధికారులకు అందజేసి సవరణలు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, వీఆర్వో చంద్రమోహన్, సర్వేయర్లు కృష్ణ, కవిత, పార్థసారధి, శ్రీధర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్రామాలలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడుతుంది

రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన దే విజయం

-ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న

పెద్దకడబూరు
గ్రామాలలో జనసేన పార్టీ బలోపేతానికై మంత్రాలయం జనసేన ఇన్చార్జ్ వాల్మీకి లక్ష్మన్న మండలంలోని కంబదహాల్, మేకడొన, గ్రామాలలో జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ రావు 2024 ఎన్నికల్లో జనసేన టిడిపి పొత్తు భాగంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన, టిడిపి విజయం తప్పకుండా సాధిస్తుందని, దీనికోసం జన సైనికులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరు కలిసి ప్రజల సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందని, రైతులకు స్త్రీలకు నిరుద్యోగయువతకు, సామాన్య ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సదుద్దేశంతో చంద్రబాబు నాయుడుతో పవన్ కళ్యాణ్ కలిసి నడుస్తున్నారని అన్నారు. ఈ అలీ భాష, మల్లికార్జున, రాఘవరెడ్డి, గౌస్ మోదిన్, నరసయ్య, రామకృష్ణ, శ్రీనివాసులు, హనుమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..!

-ఏ.ఓ విజయలక్ష్మి

(చిప్పగిరి)
రైతులు సాగుచేసిన కందిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చిప్పగిరి మండల వ్యవసాయ అధికారిణి సి. జయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం మార్క్ఫెడ్, నాఫెడ్ సంస్థల ద్వారా కందిని కొనుగోలు చేస్తుందని ఆమె చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా కందిని విక్రయించాలనుకున్న రైతులు సమీప ఆర్ బి కే లో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం రైతుల పొలాల్లోకి వచ్చి నాణ్యతను బట్టి కొనుగోలు చేస్తారని ఆమె పేర్కొన్నారు. నా ఫె డ్ ద్వారా అమ్మకాలు సాగించాలనుకున్న రైతులు సమీప ఆర్ బి కే లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించాలన్నారు. నాఫెడ్ ద్వారా విక్రయించాలనుకున్న రైతులు కందులను ఆదోని మార్కెట్ కు తరలించాల్సి ఉంటుందన్నారు. ప్రతిరోజూ బహిరంగ మార్కెట్లో ఏ రేటు ఉంటుందో ఆ రేటు కనుకూలంగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. నాఫెడ్ నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కందులు కొనుగోలు చేస్తారన్నారు. నా ఫెడ్ కు కందులను అమ్మదలచుకున్న రైతులు ఆర్ బి కే ల్లోనిఅగ్రికల్చరల్ అసిస్టెంట్ ను సంప్రదించిన అనంతరం రైతు పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ అకౌంట్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. నాఫెడ్ కు కందులను విక్రయించాలనుకున్న రైతులు ఆలూరు డిసిఎంఎస్ మొబైల్ నంబరు 8374788869 ను సంప్రదించాలని ఏ.ఓ జయలక్ష్మి సూచించారు.